## ఎన్నికల కోడ్ ఉల్లంఘన

• మాజీ మంత్రి దయాకర్‌రావు సహా పలువురిపై కేసు నమోదు

2





www.netifocusnews.com

నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

తెలంగాణ జిల్లాలు

శుక్రవారం 30, జనవరి 2026 పేజీలు:4



# ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

• 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ గౌడ్



తొర్రూరు, (నేటి ఫోకస్‌న్యూస్ ప్రతినిధి/ఒరుగంటి సైదులు)-జనవరి 29:

మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ 1వ వార్డ్ కౌన్సిలర్ అభ్యర్థి తాళ్లపల్లి శ్రీలత రమేష్ గౌడ్ మద్దతు దారులతో భారీ ర్యాలీ నిర్వహించి గురువారం డివిజన్ కేంద్రంలోని మాజీ వార్డు కౌన్సిలర్ భూసాని రాము-రమ లతో కలిసి మున్సిపాలిటీ నామినేషన్ల స్వీకరణ కేంద్రంలో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా అభ్యర్థి శ్రీలత రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డిల మద్దతుతో మున్సిపల్ ఎన్నికల్లో ఒకటవ వార్డు నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచామని, తనను ఆశీర్వదిస్తే వార్డు అభివృద్ధికి అంకితభావంతో కృషి చేస్తానని తెలిపారు. విద్యావేత్తగా, బిసి మేధావిగా, తెలంగాణ సామాజిక ఉద్యమ కారునిగా ఈ వార్డు ప్రజలకు సుపరిచితులమని, గత కొంతకాలంగా వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. వార్డులోని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు, సంక్షేమ పథకాలు అందేలా, కాలనీలో సిసి రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్ దీపాలు వంటి సౌకర్యాలు సమకూరేలా కృషి చేస్తానని తెలిపారు. వార్డు ప్రజలు పెద్ద మనసుతో ఆలోచించి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షురాలు రేణుక, కాంగ్రెస్ నాయకులు పేరటి యాకూబ్ రెడ్డి, హనుమాండ్ల దేవేందర్ రెడ్డి, రేగూరి వెంకన్న, సంపత్, కుమార్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.









# భక్తి పారవశ్యంలో సమ్మక్క-సారక్క జాతర

• ముల్కనూర్ జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి
• మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కులు చెల్లింపు
• గాలిలోకి కాల్పులు జరిపిన ఏసిపి

భీమదేవరపల్లి, (నేటి ఫోకస్‌న్యూస్):

సమ్మక్క-సారక్క జాతర అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మండలం లోని ములకనూరులో నిర్వహిస్తున్న జా తరలో భాగంగా సమ్మక్క దేవత గద్దకు చేరుకోవడంతో భక్తి వాతావరణం నెలకొంది. ముందుగా కా జీపేట ఏసిపి ప్రశాంత్ రెడ్డి గాలిలోకి ఏడు రౌండ్లు కాల్పులు జరిపారు. అనంతరం గిరిజన సంప్రదాయాల ప్రకారం పూజారులు ప్రత్యేక మంత్రోచ్చారణల మధ్య అమ్మవారిని గద్దపై కొలువుదీర్చారు. ఈ వేడుకను దర్శించేందుకు పరిసర గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అమ్మవారికి బంగారం, బెల్లం, కొబ్బరికాయ లు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు. డోలు, తాశాల మేళంతో జాతర ప్రాంగణం మార్మోగింది.గురువారం జాతరకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారికి నిలువెత్తు బంగారం సమర్పించారు. జాతరలో స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్న మంత్రి ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి మాట్లాడుతూ జాతరలో అమ్మవార్లు గద్దెలపైకి వచ్చే సమయంలో ఫైరింగ్ నిర్వహించే సంప్రదాయం గతంలో ఉండేదని, స్థానిక నాయకులు దృష్టికి తీసుకురావడంతో డీజీపీ, సీపీతో మాట్లాడిన అనంతరం ఈ సాయంత్రం ప్రభుత్వం తరపున స్వాగత ఫైరింగ్ నిర్వహిం చనున్నట్లు తెలిపారు. ఇది భక్తుల విశ్వాసం, స్థానిక సంప్రదాయానికి ప్రతీక అని పేర్కొన్నారు. లక్షలాది మంది భక్తులు జాతరకు తరలివస్తున్నారని, ప్రాంతంలో సమృద్ధిగా వర్షాలు కురిసి పంటలు బాగా పండాలని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండా లని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.

## జాతరలో వైద్య సేవలు

భక్తుల ఆరోగ్య భద్రత కోసం ప్రత్యేక ప్రథమ చికిత్స వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అత్యవసర మందులు, టిటి, ఏఆర్వీ ఇంజెక్షన్లు అందుబాటులో ఉంచారు. 108 అంబులెన్స్‌ను శిబిరం వద్ద సిద్ధంగా ఉంచగా, డీఎంహెచ్ఓ ఆదేశాల మేరకు డా.జ్యోత్స్న, డా.రహ్మాన్‌తో పాటు ఏఎన్ఎంలు, ఆశాలు మూడు షిఫ్ట్‌లలో విధులు నిర్వహిస్తూ సేవలంది స్తున్నారు.

## పోలీసుల పటిష్ట భద్రత





జాతర సందర్భంగా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ ఆధ్వర్యంలో ములకనూర్, వంగర, ఎల్కతుర్తి ఎస్సైలు రాజు, దివ్య, ప్రవీణ్ నేతృత్వంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులు, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలు కట్టుదిట్టంగా అమలు చేస్తున్నారు. జాతర ప్రాంగణం పరిసరాల్లో పోలీసులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు.

## విద్యుత్, పారిశుద్ధ సేవలు నిరంతరం

జాతర సందర్భంగా విద్యుత్ శాఖ, పారిశుద్ధ కార్మికుల ఆధ్వర్యంలో సేవలు నిరంతరం కొనసాగుతున్నాయి. ఎంపీడీవో వీరేశం ఆధ్వర్యంలో ములకనూర్ పంచాయతీ కార్యదర్శి పూర్ణచందర్ సమన్వయంతో పారిశుద్ధ కార్మికులు శుభ్రత పనులు చేపడుతున్నారు. అలాగే ఏఈ లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో విద్యుత్ సరఫరాలో ఎలాంటి ఆటంకం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసి జాతర ప్రాంతంలో విద్యుత్ సేవలు నిరంతరంగా అందిస్తున్నారు.

# కల్వకుర్తిలో 57 నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థులు





**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్: జనవరి 29:** కల్వకుర్తి పురపాలక సంఘం పరిధిలోని 22 వార్డులకు గాను గురువారం ఆయా పార్టీల నాయకులతోపాటు స్వతంత్ర అభ్యర్థుల నుంచి 57 నామినేషన్లు దాఖలు చేశారని కమిషనర్ తెలిపారు. ఇందులో బీజేపీ పార్టీ నుండి = 9, INC పార్టీ నుండి 18, BSP 1, దీ=ూ నుండి 19, CPI నుండి 1 మరియు ఇండిపెండెంట్స్ వారు 9 మొత్తం 57 నామీనేషన్లు రావడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు.

మీూాతో కలిసి నామినేషన్ వేసిన ఛైర్మన్ అభ్యర్థి బృంగి రత్నమాల ఆనంద్ కుమార్

కల్వకుర్తి మునిసిపాలిటీ పరిధిలోని 7వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఛైర్మన్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బృంగి రత్నమాల ఆనంద్ కుమార్ స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డితో కలిసి నామినేషన్ వేశారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, పార్టీ నాయకులు రాములు, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్ రెడ్డి ఉన్నారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 17వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పార్టీ సీనియర్ నాయకుడు శానవాజ్ ఖాన్ పేరు ఖరారు అయింది. దీంతో వార్డుకు చెందిన పలువురు నాయకులతో కలిసి గురువారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. పార్టీకి నేను చేసిన సేవలను గుర్తించి కౌన్సిలర్గా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన పార్టీ అధిష్టానానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థిగా కడారి పద్మ తిరుపతయ్య యాదవ్ పేరును పార్టీ అధిష్టానం ప్రకటించింది. పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వారికి గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఎన్నికల ప్రచారం సైతం మొదలుపెట్టారు. వార్డులోని ఇంటింటికి వెళ్లి రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మాకు అండగా నిలవాలని కోరుతున్నారు. నామినేషన్ వేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా విస్లావత్ ప్రియాంక పేరును పార్టీ అధిష్టానం చేసింది. దీంతో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జమ్ముల శ్రీకాంత్తో కలిసి గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. రెండవ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన నాయకులకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డు బీఆర్ఎస్ అభ్యర్థిగా బృంగి వివేకానంద పేరును పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. దీంతో మాజీ కౌన్సిలర్ బోజిరెడ్డితో కలిసి గురువారం నామినేషన్ వేశారు. నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 22వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 21వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గోరటి శివశంకర్ పేరును పార్టీ అధిష్టానం ఖరారు చేయడంతో గురువారం మాజీ కౌన్సిలర్ సైదులు, పార్టీ సీనియర్ నాయకులు బండారి శ్రీనివాసులు తో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 21వ వార్డు నుంచి టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం కల్పించిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, మున్సిపల్ మాజీ చైర్మన్ హెడ్మా సత్యం లతో పాటు పార్టీ నాయకులకు , 21వ వార్డు ఓటర్ మహాశయులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ సమస్యల పరిష్కారానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి కానీ అభివృద్ధి ధ్యేయంగా కౌన్సిలర్ గా మీ ముందుకు వస్తున్నానని ఆశీర్వదించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు,

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 5 వార్డు తిమ్మరాసిపల్లి దీ=ూ పార్టీ అభ్యర్థిగా తుప్పల సిరియాల్ను పార్టీ అధిష్ఠానం ఖరారు చేసింది. తెలంగాణ ఉద్యమం నుంచి పార్టీ కోసం క్రమశిక్షణ కల్గిన కార్యకర్తగా పనిచేస్తూ.. తమపై పూర్తి విశ్వాసంతో పార్టీ అధిష్ఠానం అవకాశం కల్పించిందన్నారు. ఇక్కడ జనరల్ స్థానానికి ఒక బడుగు బలహీన వర్గం బిడ్డకు అవకాశం కల్పించడంతో పార్టీకి ధన్యవాదాలు తెలియజేశారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు స్వతంత్ర అభ్యర్థిగా వరుశపాకుల శారద శేఖర్ నామినేషన్ వేశారు. కాంగ్రెస్ పార్టీలో కీలక పాత్ర పోషించిన శారద శేఖర్కు పార్టీ టికెట్ రాకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. వార్డుకు సంబంధించిన పలువురు నాయకులు కలిసి గురువారం ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు అందజేశారు.

కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు సీపీఐ అభ్యర్థిగా దార దాసు నామినేషన్ వేశారు. సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జి పులిజాల పరశురాంతో కలిసి ఎన్నికల రిటర్నింగ్ అధికారికి గురువారం నామినేషన్ పత్రాలను అందజేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న సీపీఐకి వార్డు ప్రజలు అండగా నిలవాలని పరుశురాములు విజ్ఞప్తి చేశారు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘన: మాజీ మంత్రి దయాకర్ రావు సహా పలువురిపై కేసు నమోదు

**తొర్రూర్ నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు జనవరి 29**

ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న సమయంలో రోడ్డుపై రాస్తారోకో నిర్వహిస్తూ, విధుల్లో ఉన్న పోలీసులను అడ్డుకుని, కోడ్ అమలులో ఉందని చెప్పిన పోలీసులతో వాగ్వాదానికి దిగిన ఘటనలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహా ఆయన అనుచరులపై కేసు నమోదు చేశారు.



నిబంధనలను అతిక్రమిస్తూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించినందుకు పసమర్తి సీతారాములు, మంగళపల్లి శ్రీనివాస్, పల్లా సుందర్ రావు, కల్వకొలను ప్రవీణ్ రాజు, లకావత్ సురేష్, ఈదురు అయిలయ్య, ధరావత్ గాంధీ నాయక్, కుర్ర శ్రీనివాస్, చామకూరి ఐలయ్య, పారుపాటి శ్రీనివాస్, రంగు కుమార్ తదితరులతో పాటు మరికొందరిపై పోలీసులు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



## మార్చాల గ్రామానికి రెండో విడతలో 70 ఇందిరమ్మ ఇళ్లు

### కల్వకుర్తి మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు జి. భారతమ్మ..

**కల్వకుర్తి, నేటి ఫోకస్ న్యూస్ జనవరి 29:** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో రెండో విడతలో 70 ఇందిరమ్మ ఇళ్లు రావడం జరిగింది అని ఇందిరమ్మ కమిటీ సభ్యురాలు జి.భారతమ్మ తెలిపారు. మొదటి విడతలో మార్చాల గ్రామానికి 30 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశారు, అందులో 25 ఇళ్ళు నిర్మాణంలో ఉన్నయని,మార్చాల గ్రామానికి కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి పెద్దపీట వేసి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడానికి ముందుకు వచ్చారని ఎమ్మెల్యే కసిరెడ్డి కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని నిరుపేదలకు ఉచితంగా సొంతిల్లు నిర్మించుకునేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభించారని తెలంగాణ రాష్ట్రాన్ని వికాసం వైపు నడిపించేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు.

## లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదా వితరణ

**తొర్రూరు నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు జనవరి 29**



లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు డాక్టర్ సూర్నం రామ నరసయ్య అధ్యక్షతన గురువారం తొర్రూరు బస్ డిపో లో సమ్మక్క సారక్క మేడారం జాతర సందర్భంగా వివిధ ప్రదేశాల నుండి వచ్చిన బస్సు కండక్టర్లకు మరియు డ్రైవర్లకు, బస్ డిపో స్టాఫ్ కి, మె-ుత్తం 250 మందికి అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు.

తొర్రూరు బస్ డిపో సిబ్బందికి జ్యూట్ బ్యాగులను అందజేశారు.

ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ దామెర సరేష్, క్లబ్ సెక్రెటరీ ముడుపు రవీందర్ రెడ్డి, క్లబ్ ట్రెజరర్ వజినపల్లి శ్రీనివాస్, జాయింట్ సెక్రెటరీ బోనగిరి శంకర్ ,డిపో మేనేజర్ పద్మావతి, ఎస్ టి ఐ రజిత , ఎం ఎఫ్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.



# సదాశివపేట మున్సిపల్ కు సంబంధించి స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో అభ్యర్థులను ప్రకటించిన TGIIC చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ జనవరి 29**

పార్టీ పరంగా ఎవరికి స్థానం లభించిన మిగిలిన కార్యకర్తలు వారిని గెలిపించుకుని మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగురవేయాలి ప్రజలకు సౌకర్యాలు కల్పించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ప్రత్యర్థి పార్టీ అభ్యర్థులు ఆడే మైండ్ గేమ్ ను ఆలోచించకుండా ధైర్యంగా ముందుకు వెళ్ళండి అని కార్యకర్తలకు సూచన.

.వార్డు వారిగా అభ్యర్థుల వివరాలు
1 వార్డు. పిల్లోడి విశ్వనాథం
2. ఎరుకల నర్సింలు
3. రేణుక చిరంజీవి
4. మొయిజ్
5. ఉత్తేజ ఫాతిమా
7 అనిత విష్ణువర్ధన్ రెడ్డి
8 రేణుక శ్రీనివాస్ గౌడ్
9 అరుణ్ కుమార్
10 కంది నర్సింలు
11 గోపి ప్రియాంక
12. పులిమామిడి మమత రాజు
13. భవానీ విశ్వనాథం
14. స్వరూప రమేష్
15. గోసియ బేగం
16. కొత్తగొల్ల చంద్ర శేఖర్
17 షాజీ
18. నికిత ప్రేమ కుమార్
19. రోజా నాగరాజు
20. అంజమ్మ సత్యనారాయణ
21. వాజిద్
22 పట్నం విజయ లక్ష్మీ సుభాష్
23 లక్ష్మీ ప్రియ భరత్
.24 కాలిం
25. శంకర్ గౌడ్
26. హారిక విజయ్

# 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన పులిమామిడి మమత

**ఫోకస్ న్యూస్ : బామిని రఘుపతి స్టేట్ కోఆర్డినేటర్ జనవరి 29**

సాధారణ ఎన్నికలు 2026 లో భాగంగా సదాశివపేట మున్సిపల్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా శ్రీమతి. శ్రీ పులిమామిడి మమత రాజు దంపతులు తన వార్డు ప్రజలందరితో కలిసి భారీ ఊరేగింపుతో గురువారం రోజున ఉదయం 10 30 నిమిషాల నుండి పాతకేరిలోని పిఎంఆర్ గణేష్ మండపం నుండి వార్డు సభ్యులు నాయకులు, మిత్రులు శ్రేయోభిలాషులందరితో కలిసి బాణాసంచా కాలుస్తూ తన వార్డు గుండా ఊరేగింపుగా వెళ్లి తమ సతీమణి అయిన పులిమామిడి మమత యొక్క నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి జయశ్రీ మేడంకు అందజేశారు.పులిమామిడి రాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయ డంకా మొగిస్తుందని, ప్రజలు అభివృద్ధి చేసేటటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికే మళ్ళీ పట్టం కడతారని పులిమామిడి రాజు. మీడియా ముఖంగా తెలియ పరిచారు. ఇట్టి నామినేషన్ ప్రతి పాధకులుగా పద్మ మాణిక్యం మరియు ఆంజనేయులు గౌడ్ వ్యవహరించారు.

ఇట్టి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య



అతిథులుగా సిడిసి చైర్మన్ గడీల రామ్ రెడ్డి, మండల అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, పట్టణ అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, ఆత్మ కమిటి చైర్మన్ ప్రభు, మార్కెట్ కమిటి డైరెక్టర్ చిర్రు, ఈశ్వర్ మార్కండేయ దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ వెంకన్న బాబు (లడ్డు ), ముదిరాజ్ సంఘం నాయకులు చాపల హనుమంతు,

బంటు రవి, కంది మల్లేష్, నందు, నల్ల మల్లేశం, వెంకట్, చిదానందం, వైద్యం పవన్, గంట శివన్న, పి.ఎం.ఆర్ యువసేన నాయకులు రాగం అనిల్, గుణాకర్, చిన్న, తాలెల్మ రాము, చోటు, జబ్బార్, ఫహీం, షకీల్, జాంగీర్, ఖర్చర్ల హరీష్, సంగన్న, కోసిగె కృష్ణ, వినయ్, వేణు, వెంకటేశం, చీలం సురేష్, మనోజ్, అఖిల్, సోమ శంకర్, పరమేష్, సుభాష్, పరమదాసు, చింటూ, మహిళలు మాధవి, శశికళ, స్వరూప, ఉషాకిరణ్ యూత్ సభ్యులు, మార్కండేయ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# రిజిస్ట్రేషన్ ఫీజు గోల్మాల్.. ప్రభుత్వానికి రూ.43,248 నష్టం

## మోసం చేసిన మీ-సేవ ఆపరేటర్‌పై కేసు నమోదు

**పెద్దవంగర నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఓరుగంటి సైదులు జనవరి 29**

రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీ వసూళ్లలో ప్రభుత్వాన్ని ఓ వ్యక్తి మోసగించిన ఘటన పెద్దవంగర మండల పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై ప్రమోద్ కుమార్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా, కొడకండ్ల మండలం, రంగాపురం గ్రామానికి చెందిన కొలిపాక సతీష్ కుమార్ మీ–సేవ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. తన యూజర్ ఐడీ 984864388 ద్వారా చిన్నవంగర, అవుతాపురం గ్రామాలకు చెందిన రైతుల భూ భారతి పథకం కింద నమోదైన 586/2025, 579/2025, 07/2026 రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లలో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజు లెక్కల్లో అక్రమాలు చేసినట్లు గుర్తించారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన రూ.44,889కు గాను కేవలం రూ.1,591 మాత్రమే చెల్లించడంతో ప్రభుత్వానికి రూ.43,248 నష్టం వాటిల్లినట్లు అధికారులు నిర్ధారించారు. నిబంధనలకు విరుద్ధంగా స్టాంపు డ్యూటీ లెక్కింపును మార్చి తక్కువ మొత్తంతో రిజిస్ట్రేషన్లు చేసినట్లు తహసీల్దార్ ఫిర్యాదు చేయడంతో, పోలీసులు దర్యాప్తు చేపట్టారు.ఈ ఘటనకు సంబంధించిన రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, ఆర్థిక లావాదేవీలను పరిశీలించి సతీష్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఆధారాల మేరకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

# 8వ వార్డు సుభాష్ నగర్ కాలనీ స్వతంత్ర అభ్యర్థిగా కోడెల లలిత గణేష్ యాదవ్ నామినేషన్

**వార్డు అభివృద్ధియే లక్ష్యంగా ప్రజా క్షేత్రంలోకి**
**లి8 వవార్డు అభివృద్ధి లక్ష్యంగా బరిలోకి కోడెల లలిత గణేష్ యాదవ్ ....**

**కల్వకుర్తి నేటి ఫోకస్ న్యూస్ జనవరి 29:**

కల్వకుర్తి మున్సిపాలిటీ సుభాష్ నగర్ 8 వ వార్డు అభివృద్ధి ధ్యేయంగా, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కోడెల లలిత గణేష్ యాదవ్ స్వతంత్ర అభ్యర్థిగా తన నామినేషన్ దాఖలు చేశారు. సుభాష్ నగర్ కాలనీలో కోడెల లలిత గణేష్ యాదవ్ ఏనాడూ వార్డు ప్రజలకు దూరం కాకుండా నిత్యం వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూనే ఉన్నారు. ఈ సందర్భంగా కోడెల లలిత గణేష్ యాదవ్ మాట్లాడుతూగతంలో సుభాష్ నగర్ కాలనీలో ప్రధాన రోడ్ల సమస్య మురికి కాలువల సమస్యపై అభివృద్ధి కోసం తాను నిరంతరం శ్రమించానని, ప్రజల కోరిక మేరకు ఈసారి ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు వెల్లడించారు.వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించి,ఆదర్శవంతమైన వార్డుగా తీర్చిదిద్దేందుకు తనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోడెల లలిత గణేష్ యాదవ్ ఓటర్లను అభ్యర్థించారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపిస్తానని, వార్డు ప్రజల ఆశీర్వాదం తనపై ఉండాలని కోరారు. ఈ నామినేషన్ కార్యక్రమంలో కోడెల లలిత గణేష్ యాదవ్ తో పాటు ఎనిమిదవ వార్డు ప్రజలు, మహిళలు, యువకులు మరియు మద్దతుదారులు తదితరులు పాల్గొన్నారు

